BREAKING EDITION
బ్రేకింగ్ ఎడిషన్

Follow: @ANNTELUGU

# మహా పత్రిక

సోమవారం, హైదరాబాద్ 03-02-2025

WWW.EPAPER.MAHAADAILY.COM

ANN తెలుగు



# తెలంగాణ ముందడుగు

## దేశవ్యాప్తంగా జనగణన చేపట్టాలి

### మోదీ ఫెయిల్.. లోక్ సభలో రాహుల్ గాంధీ

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో జనగణన పై సర్వే నిర్వహించినట్లు తెలిపిన రాహుల్‌గాంధీ, రాష్ట్రంలో దాదాపు 90 శాతం దళితులు, గిరిజనులు, వెనుకబడినవారు, మైనారిటీలు ఉన్నారని లోక్ సభ వేదికగా వెల్లడించారు. వారి హక్కుల కోసం దేశవ్యాప్తంగా జనగనణ చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. మేకిన్ ఇండియా మంచి ఆలోచనే కానీ, కార్యాచరణలో మోదీ విఫలమయ్యారనేది స్పష్టంగా అర్ధమవుతోందని రాహుల్ విమర్శించారు. మన దేశం ఉత్పత్తులను నిర్వహించడంలో విఫలమై, ఆ రంగాన్ని చైనాకు అప్పగించిందని వివరించారు. ఇప్పుడు పూర్తిగా ఉత్పత్తిపై దృష్టి పెట్టాల్సిన సమయం వచ్చిందన్నారు. ఎంతో కీలకమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డేటా ఆధారంగా పనిచేస్తుందనీ, అయితే ఉత్పత్తి వ్యవస్థ నుంచి వచ్చే ప్రతి ఒక్క డేటా చైనాదేనని ఆందోళన వ్యక్తం చేశారు.

# బీసీ మంత్రిగా గర్విస్తున్నా..

## కులగణన సర్వే మామూలు ప్రక్రియ కాదు

### కులగణన సర్వేపై అడిగే హక్కు కవితకు ఉంది

### కేటీఆర్, హరీష్ కు మాట్లాడే హక్కు లేదు.. మీడియాతో మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్, మహా:** బిసి మంత్రిగా కులగణనసర్వేను ఆమోదించడంపై తాను గర్వపడుతున్నానని, దేశమంతా ఈరోజు తెలంగాణ వైపు చూస్తున్నదని రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కుల గణన సర్వేలో పాల్గొనని కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు సర్వే గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. కవిత కుల గణన సర్వే లో పాల్గొన్నదని, ఆమెకు అడిగే హక్కు ఉందన్నారు. కుల సంఘాలను సర్వేలో పాల్గొనాలి అని చెప్పినా పాల్గొనలేదన్నారు. కావాలనే కొంతమంది సర్వేలో పాల్గొనలేదన్నారు. సర్వేలో ప్రజలు సర్వేలో పాల్గొనేలా అవగాహన కల్పించాలని కుల సంఘాలకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. కొందరు సర్వే చేందుకు వెళ్ళిన వారిపై కుక్కలతో దాడులు చేయించారన్నారు. అయినా తాము ఎంతో కష్టపడి దేశం గర్వపడే సర్వే పూర్తిచేశామన్నారు. కుల గణన సర్వే కు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని, కుల గణన సర్వే మాములు ప్రక్రియ కాదన్నారు. సర్వేలో లక్ష మంది ఉద్యోగులు పాల్గొన్నారన్నారు.

# కేంద్రానిది రాజకీయ బడ్జెట్

## ఆర్థిక అంతరాలు పెంచుతున్న బీజేపీ విధానాలు

### స్థానిక ఎన్నికలకు సిద్ధం కండి.. సి.పి.ఐ జిల్లా సమితి సమావేశంలో కూనంనేని




**ఖమ్మం 3 ఫిబ్రవరి : మహా.** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ బీజేపీ బడ్జెట్ అని బీజేపీ రాజకీయ అవసరాలను తీర్చేవిధంగా బడ్జెట్ ఉందని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. బీజేపీ రాజకీయ అవసరాలకనుగుణంగా కేటాయింపులున్నాయని ఆయన తెలిపారు. సి.పి.ఐ జిల్లా సమితి సమావేశం సోమవారం కొండపర్తిగోవిందరాలు అధ్యక్షతన స్థానిక గిరిప్రసాద్భవన్లో జరిగింది. సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సాంబశివరావు మాట్లాడుతూ బీజేపీ విధానాలతో ఆర్థిక అంతరాలు పెరుగుతున్నాయని, పేదలు మరింత పేదలవుతుంటే సంపన్నలు మరింత సంపద పోగేసుకునే అవకాశాన్ని బీజేపీ కల్పిస్తుందని ఆయన అన్నారు. బడ్జెట్ తర్వాత సామాన్య ప్రజలకు సైతం బీజేపీ విధానాలు అవగతమవుతున్నాయని వేతన జీవులకు ఊరట అన్న ప్రకటన సోమవారం నిర్మలా సీతారామన్ ప్రకటనతో వేతన జీవులను సైతం ఆలోచింప చేస్తుందన్నారు. ఒక మత విశ్వాసలను రెచ్చగొడుతూ మరోపక్క ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ దేశంలో శాంతి, ప్రజా స్వామ్య పరిరక్షణకు బీజేపీ ప్రమాదకరంగా మారిందన్నారు. ధరల నియంత్రణపై కేంద్రప్రభుత్వం పట్టుకోల్పోయిందని రైతులు వ్యవసాయ కూలీలు కార్మికులను పూర్తిగా విస్మరించారని సాంబశివరావు తెలిపారు. తెలంగాణాలోని రేవంత్ సర్కార్ సైతం ప్రజల ఆలోచనలకనుగుణంగా పథకాలను అమలు చేయవలసి ఉన్నదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉన్న విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సాంబశివరావు సూచించారు. అతిత్వరలో స్థానిక సంస్థలకు ఎన్నికలు జరిగే అవకాశం వున్నదని పంచాయతీలు, ఎం.పి.టిసి, జెడ్పీటీలలో మెరుగైన ఫలితాలను సాధించేందుకు పార్టీకృషి చేయాలని, పార్టీ బలానికి అనుగుణంగా ఫలితాలొచ్చేలా నేతలు కృషిచేయాలన్నారు. పార్టీ శతాబ్ది ఉత్సవాల సభ డిసెంబర్ 26న ఖమ్మం జరుగనున్నదని ఇందుకోసం పార్టీ క్యాలండర్ ఏర్పాటు చేసుకొని తదనుగుణంగా పార్టీ కార్యక్రమాలనుచేపట్టాలన్నారు. క్యాడర్ను సన్నద్ధం చేసేందుకుసభలు, సమావేశాలు సెమినార్లు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలాన తదితరులు పాల్గొన్నారు. సభకు ముందు సంతాప తీర్మానాన్ని రాష్ట్ర సమితి సభ్యులు యర్రాబాబు ప్రవేశపెట్టారు.

## టీపీసీసీ పిలుపుతో రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు




# ఆదిలాబాద్‌కు కేంద్రమిచ్చింది గుండు సున్నా

## కంది శ్రీనివాస రెడ్డి

### బడ్జెట్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్ శ్రేణులతో ధర్నా

### నల్ల కండువాలు ధరించి నిరసన.. కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు ఆఫీస్ నుండి ర్యాలీ.. బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు.. బడ్జెట్ ప్రతుల దహనం

**ఆదిలాబాద్, మహా :** కేంద్రం బడ్జెట్ లో ఆదిలాబాద్ కు గుండు సున్నా ఇచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇన్చార్జి కంది శ్రీనివాసరెడ్డి కేంద్రం లోని బీజేపీ ప్రభుత్వం పై విమర్శలు కురిపించారు. టీపీసీసీ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి నల్ల కండువాలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు.కంది శ్రీనివాస రెడ్డి క్యాంపు కార్యాలయం నుండి భారీ ర్యాలీ తీసారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద పెట్టున నినాదాలు చేసారు. స్థానిక బీజేపీ ఎంపీ ,ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినదించారు. అనంతరం బడ్జెట్ ప్రతులను దహనం చేసారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన తాజా బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంతో పాటు ఆదిలాబాద్ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆయన ఆరోపించారు. ఆదిలాబాద్ ప్రజలు నలుగురు ఎమ్మెల్యేలను ఒక ఎంపీ ని ఓట్లేసి గెలిపిస్తే ఏం చేశారని మండిపడ్డారు. జీఎస్టి రూపంలో ప్రజలను పీల్చి పిప్పిచేసి వసూలు చేసిన కోట్లాది రూపాయలకు బదులుగా బడ్జెట్లో గాడిద గుడ్డు ఇచ్చారని విమర్శించారు.బడ్జెట్ ఆదిలాబాద్ నుండి కేంద్రానికి ఎంత వెల్లింది బదులుగా కేంద్రం ఆదిలాబాద్ కు తిరిగి ఏమిచ్చిందో బహిరంగా చర్చకు తాను సిద్ధమని ఇక్కడి ఎంపీ, ఎమ్మెల్యే సిద్ధమా అని ప్రశ్నించారు.జిల్లా వాసుల చిరకాల వాంఛ అయిన అదిలాబాద్ టు ఆర్మూర్ రైల్వే లైన్ ,సీసీఐ పునరుద్ధరణ , విమానాశ్రయ ఏర్పాటు , టెక్స్ టైల్ పార్క్ లాంటి అభివృద్ధి పనులకు బడ్జెట్ లో నిధులు కేటాయించ లేదన్నారు. ఇది ఆదిలాబాద్ కు జరిగిన తీవ్ర అన్యాయంగా ఆయన పరిగణించారు . బడ్జెట్ లో మార్పులు చేర్పులు చేసి ఆదిలాబాద్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేసారు. బడ్జెట్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆదిలాబాద్ జిల్లాకు నిధులు తీసుకు రావడంలో ఇక్కడ ఆ పార్టీ నుండి గెలిచిన ఎంపీ ఎమ్మెల్యేలు విఫలమయ్యారని మండి పడ్డారు. జిల్లా ప్రజలు మంచి జరుగుతుందని నమ్మి ఓట్లేసి గెలిపిస్తే కనీసం ఒక్క పనికి కూడా నిధులు తేలేదన్నారు . ఫెయిల్యూర్ కి నైతిక బాధ్యత వహించి ఆదిలాబాద్ జిల్లాకు చెందిన బీజేపీ ఎంపీ ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ రావు పటేల్,జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు గిమ్మ సంతోష్ రావు,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపల్లి నగేష్,బేల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఫైజల్లా ఖాన్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్లు ఆవుల వెంకన్న,కలాల శ్రీనివాస్,బండారి సతీష్,సంద నర్సింగ్,యెల్మెల్వార్ రామ్ కుమార్, భూమన్న,జాఫర్ అహ్మద్,నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, ఎం. ఏ షకీల్,కిజర్ పాషా, మొహమ్మద్ రఫీక్,ఎం.ఏ కయ్యుమ్,అల్చెట్టి నాగన్న,బండి దేవిదాస్ చారి,యెల్టి భోజా రెడ్డి,నానాజీ పటేల్ వైద్య,ఇజ్జగిరి సంజయ్ కుమార్,మానే శంకర్, ప్రభాకర్,సాహెబ్రావు, శ్రీ రామ్,అతిక్ ఉర్ రహమాన్, మహిళా నాయకురాలు శ్రీలేఖ ఆదివాసీ,దేశెట్టి ప్రభావతి,నల్వాల సుమ,రమ,మంథకిని,అఫ్రోజ భారీ సంఖ్యలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.




